# 19

# యేసు అనుగ్రహించు సమాధానం

## (యోహాను 16)

*"నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను" (33 వచనం).*

మేడగదిలో అపొస్తలులతో వారు ఆయనలో సమాధానమును అనుభవించగలుగుతారనే వాగ్దానము ద్వారా యేసు తన సంభాషణలను ముగించాడు. దీనిని గురించి మనం ఆశ్చర్యపడడం లేదు. ఆయన భూసంబంధమైన జీవితము "శుభవార్త," "గొప్ప సంతోషము," మరియు "ప్రజలందరిలో సమాధానము" అని తన పుట్టుకను అనుసంధానముచేసిన దేవదూత ప్రకటనతో ప్రారంభించబడెను (లూకా 2:10, 14). పరలోకపు ఆతిథ్యదాత పొందికతో ఈ ప్రకటన, యేసు - సిలువ నీడలో కూడ - దిగ్భ్రాంతి చెందిన తన అపొస్తలుల కొరకు కల్గియున్న సమాధానమును సూచించాడు.

ఆయన తన అపొస్తలులకు దేవునితో సమాధానమును అనుగ్రహించుట లేదు. ఇంతకుమునుపే వారు దానిని కల్గియుండిరి, ఆయనతో నిబంధన బాంధవ్యములోనికి ప్రవేశించినప్పుడే ఆ దేవునిలో న్యాయపు సమాధానమును పొందుతారు. ఆయన రక్షణను అంగీకరించుటలో, దేవుని ఆహ్వానమునకు వారు స్పందించారు మరియు వారు దేవుని తీవ్రమైన కోపము క్రిందకు కాక ఆయనతో సమాధానముగా నుండిరి. అపొస్తలుల ప్రస్తత స్థితిలో, ఆయన కృప క్రింద నివసించేవారికి "ఏ శిక్షలేదు" అని వారు ప్రకటించవలసియుండెను (రోమీయులకు 8:1 చూడుము). యేసు వారిముందుంచిన సమాధానం, కష్టములు, ప్రయాసములు మరియు ఆపదల మధ్య ఉంచిన సమాధానం - ఎప్పుడైతే వారు ఆయన సన్నిధికి ప్రార్థనలో వీటిని తెచ్చినప్పుడు దేవుని సమాధానం వారిదగును. కృప ద్వారా రక్షింపబడిన వారికి వెంటనే మరియు ఎడతెగకుండ శాంతికరమైన సమాధానం అనుగ్రహింపబడును. దేవుని శాంతి అనుభవపూర్వకమైనది అది ఆయన యొద్దకు వచ్చినవారికి ఆయన అందిస్తాడు మరియు జీవితపు తుఫాను సుడి గాలిలో నెమ్మదిని తన పిల్లలకు అనుగ్రహించి దయచేస్తాడు.

మేడగదిలో తన సంభాషణంతటిలో, కలత చెందెడి కాలము ముందున్నదని వారిని హెచ్చరించియున్నాడు. ఆయన మాటల ద్వారా లోకములో ఉండు దుష్టులైన మనుష్యులు వారిని ద్వేషిస్తారని (15:18-25), వారిని హింసిస్తారని (15:20), మరియు నీతికొరకు వారి నామములను అపనిందలపాలు చేస్తారని వారికి తెలుసు. లోకము వారిమీదికి తెచ్చు శ్రమలను గురించి మరొకసారి వారితో మాట్లాడినప్పుడు వారి మనస్సులు కలవరములో సుడులు తిరిగియుంటూ ఉండి యుండవచ్చును. ఎలాగైనప్పటికి, "... నాయందు మీకు సమాధానము" అను మాట వినుట వారికి ఎంత మంచి వార్తయై ఉంటుందో!

ప్రతికూలత మిక్కిలి స్పష్టముగా ఉండెను: లోకములో వారు కష్టమును ఎదుర్కొనవలసియుండెను, కాని యేసులో వారికి సమాధానం కలుగును. తన మేడగది

సంభాషణలో సమాధానం వాగ్దానము వారికిచ్చిన చివరి సందేశము, మరియు అది ఒక గొప్పదైన ఓదార్పుయియ్యుండెను. "నా వాగ్దానముల మీద కేంద్రీకరించండి, మీ సమస్యలమీద కాదు" అని ఆయన వారికి చెప్పాడు. ఆయన తన మంచి వార్తను చివరివరకు నిలిపాడు. వారు వేదనను సహించుచుండినను మరియు ఎడతెగని వ్యతిరేకతను ఎదుర్కొనుచున్నను, యేసు వారితో ఉంటాడు మరియు సమాధానమును వారికి అనుగ్రహిస్తాడు.

ఆయన వారికి అందించు సమాధానమును గురించి ఎక్కువ వివరించనప్పటికీ, ప్రత్యేకమైన లక్షణములను వారి మనస్సులలోను మరియు మన మనస్సులలోను ఉండుటకు సరిపోయినంత చెప్పాడు. యేసుని సంక్షిప్తపు మాటల ప్రకారము, ఆయన సమాధానము ఎలా ఉంటుంది?

## ఆయన మాటల ద్వార సమాధానం

*ఆయన మాటలలో సమాధానం లంగరువేసింది.* యేసు మాటలను సత్యముగా మనము ఆలింగనము చేసుకున్నప్పుడు ఆయన సమాధానం మనదగును. ఆయన యిలా చెప్పాడు, "నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను" (16:33ఎ). వారికి సమస్తమును బోధించాడు, అందువలన వారు సమాధానం పొందునట్లు చెప్పాడు. లోకము వారిని ఎలా చూచినను తన అనుచరులకు సమాధానము కలుగవలెననునది యేసు యొక్క ఒక ప్రాథమికమైన హృదయపు తలంపు. ఇంతకుమునుపు యేసు యిలా చెప్పాడు, "శాంతి మీ కనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయములను కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (14:27).

యేసు అనుగ్రహించు సమాధానం అధికారయుతమైనది మరియు వాస్తవమైనది; అది అస్పష్టమైన, మంచుకమ్మినట్లుండిన తలంపు కాదు. ఆయన బోధ నిజమైన శాంతికి మార్గము చూపును, మరియు ఆయన బోధలకు విధేయులైనవారు దానిని గట్టిగా పట్టుకొని మరియు కౌగలించుకొందురు.

## ఆయనయందు మాత్రమే సమాధానం

యేసునందు మాత్రమే శాంతి దొరుకుతుంది. యేసు చెప్పిన మాటలను అపొస్తలులు ఈ విధముగా విన్నారు; "నాయందు మీరు సమాధానం కల్గియుంటారు," ఆయనయందు నివసించు ప్రాముఖ్యతను ఆయన వారికి ముందుగానే చూపించాడు. "ద్రాక్షావల్లి నేను, తీగెలు మీరు ఎవడు నాయందు నిలిచి యుండునో నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" (15:5). యేసులేకుండ వారు ఫలించరు, మరియు ఆయన లేకుండ వారికి సమాధానం కలుగదు.

అంధకార శక్తులను జయించుటకు యేసు సిలువ యొద్దకు వెళ్ళుచుండెను. దుష్టమైన వాటిని చూచి చూడనట్లు ఊరకుండుట మరియు దుష్టత్వమును చేయ తలంచునట్లు చేసే లోకము సిలువ రక్తము చిందించుట ద్వారా సాధించబడు విజయమును అడ్డగించలేకపోయెను. భవిష్యత్‌లో, ఆయనలో నిలిచియుండువారు ఆయన బలియొక్క జయములో పాలుపొందుతారు. దానిని కోరే ఎవరికైన యేసు కృపను పొందు అవకాశము కల్పించాడు, మరియు దానిని

అందుకొనుటకు ఇష్టపడువారికి ఆయన శాంతిని కలుగజేస్తాడు. ఆయన సన్నిధిలో నివసించువారికి మాత్రమే ఈ శాంతి వస్తుంది – ఆయన క్షమాపణ కప్పుక్రింద మరియు శక్తి క్రింద మరియు వాగ్దానములలో నివసించువారికి ఈ శాంతి లభిస్తుంది.

## ప్రతి శోధనలో సమాధానం

*ప్రతి శ్రమను గురించి తెలుపు సమాధానం.* యేసు యిలా చెప్పాడు, "లోకములో మీకు శ్రమ కలుగును, అయినను ధైర్యము తెచ్చుకొనుడి. నేను లోకము జయించియున్నాను." "భంగపాటును ఎదిరించుటలో మనము ధైర్యము తెచ్చుకోవాలి, యేసు మనలకు క్షమాపణను అందించాడు" (మత్తయి 14:27). భయమును ఎదిరించుటలో మనము ధైర్యము తెచ్చుకో గలిగియుండాలి. యేసు ఆయన సన్నిధిని అందించాడు (మార్కు 6:50). అగ్నివంటి శ్రమలలో మనము ధైర్యము తెచ్చుకొని ఎదిరించాలి, యేసు ఆయన శాంతిని మనకు అందించాడు (యోహాను 16:33).

అత్యాశ్చర్యమైన సువార్త యేసు "లోకమును జయించాడు" – లోకపు శ్రమలు, అతిక్రమములు, దాని శోధకుడు, దాని రోదనలను మరియు దాని అనిత్యతను జయించాడు. యోహానుతో మనము యిలా చెప్పగలము, "దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1 యోహాను 5:4). యేసు విజయము లోతైయుండెను, అది లోకము మనవైపు విసరు దేనినైన కప్పివేయగలదు. అది పొడవైయుండెను, మన యాత్ర ముగించువరకు మనము దానిలో పాల్గొనవచ్చును. అది వెడల్పై యుండెను, ఎవరైన విశ్వసించు మరియు విశ్వాసమును కొనసాగించువారు దానిని పొందగలరు.

## ముగింపు

మనము, అపొస్తలులవలె, యేసు యిచ్చు శాంతిని వెదకాలి – అది ఆయన సత్యము ద్వారా, ఆయన సన్నిధిలో నివసించుటద్వారా, ఈ లోకపు శ్రమలను జయించుటద్వారా లభిస్తుంది. మనము ఈ శాంతిని ఎలా పొందుతాము మరియు దానిలో నిలిసి యుంటాము? శాంతికి మార్గము రోమీయులకు 6:3లో సూచింపబడినది: ఆయన సువార్తకు లోబడుట ద్వారా ఆయనలో ప్రవేశిస్తాము (రోమీయులకు 6:17 కూడ చూడుము). మనము వెలుగులో నడచుట ద్వారా ఆయనయందు నిలిచియుందుము (1 యోహాను 1:7), మరియు అప్పుడు మనలను చితకగొట్టు శ్రమలతో ఆయనను సమీపించగలము, వాటిని ఆయన పాదముల దగ్గర పెట్టగలం (ఫిలిప్పీయులకు 4:6, 7). మన విన్నపములకు ప్రత్యుత్తరంగా, దేవదూతల జట్టువలె ఆయన శాంతిని పంపుతాడని; అది మన హృదయములను కాచును మరియు ఈ జీవితంలో మనము ఎదుర్కొను భారమైన మరియు కఠోరమైన తుఫానులు వచ్చినప్పుడు నిలిపి నిమ్మళింపజేయును. మనము శాంతి రాకుమారునిలో నిలిచియుంటే, ఆయన తన ప్రశస్తమైన రక్తముద్వార తెచ్చిన శాంతిని అనుగ్రహించుటచే దీవించును, మనము ప్రతిరోజు ఆయన జీవితము మరియు విజయములో పాలుపొందుట వలన మనలను ఆవరించు శాంతి అనుభవముతో కూడ దీవించబడతాము.

*"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" (రోమీయులకు 6:3).*

*"దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:6, 7).*

*"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము" (రోమీయులకు 5:1).*